# ఊరూరా సన్నాహక సమావేశాలు

### పలుచోట్ల బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ



నర్సంపేట : పట్టణంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నర్సంపేట/ ఖానాపురం/ నల్లబెల్లి/ మట్టెవాడ: హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని సన్నాహక సమావేశాలు కొనసాగుతున్నాయి. పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, మాజీ ఎంపీపీ నల్లా మనోహర్‌రెడ్డి మాట్లాడారు. బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, గోనె యువరాజ్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మండల శ్రీనివాస్, పుల్లూరి స్వామి, బండి ప్రవీణ్ ఉన్నారు. నర్సంపేట మండలం లక్నెపెల్లి, రామవరంలో రజతోత్సవ సభ సన్నాహక సమావేశాలు జరిగాయి. పోస్టర్లను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ ఇన్‌చార్జిలు కోమాండ్ల గోపాల్‌రెడ్డి, మోతే పద్మనాభరెడ్డి, మోటూరి రవి, కొడారి రవన్న, మచ్చిక నర్సయ్యగౌడ్, పార్టీ గ్రామ అధ్యక్షులు పాత్కాల కొమ్మాలు, జినుకల విజేందర్, మాజీ సర్పంచ్ గొడిశాల రాంబాబుగౌడ్, ముఖ్య నాయకులు బారపాక భాస్కర్, పరాచికపు సంతోష్, పిండి నరేందర్, అనిల్, కిషన్, దేశింగరావు, అశోక్, రాజేందర్, భిక్షపతి, సాంబయ్య, రవి, శివ, అప్పారావు ఉన్నారు. ఖానాపురంలో రజతోత్సవ సభ సన్నాహక సమావేశం జరిగింది. మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. మాజీ ఎంపీటీసీ బోడపూలు సభ కోసం పార్టీకి రూ.2వేల విరాళం అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, వేజ్ల కిషన్, మౌళానా, పూలు, వల్లెపు శ్రీను, తరాల శ్రీను పాల్గొన్నారు. పార్టీ నల్లబెల్లి మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి నేతృత్వంలో నందిగామ, రేలకుంట, మామిండ్ల వీరయ్యపల్లి, నాగరాజుపల్లి, అర్శనపల్లిలో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్‌రావు, ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, శివాజీ, లావుడ్య తిరుపతి, ఊరటి అమరేందర్‌రెడ్డి, గుగులోత్ సారయ్య, గండు శ్రీధర్, అశోక్, నాగేశ్వర్‌రావు, రత్నాకర్‌రావు పాల్గొన్నారు. వరంగల్ నగరం 29వ డివిజన్‌లో ప్రధాన రోడ్డుకు ఆనుకొని ఉన్న గోడలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరుతో నాయకులు వాల్ రైటింగ్ రాయించారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్, నాయకులు ఇజ్జగిరి భీమరాజ్, మార్త కిరణ్, ఎండీ జావీద్ పాల్గొన్నారు. కాగా, ఈనెల 18న డివిజన్‌లో పశ్చిమ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ ఇంటింటా ప్రచారం చేయనున్నట్లు బీఆర్ఎస్ నేత కొడకండ్ల సదంత్ తెలిపారు.



నర్సంపేట : సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ నల్లా మనోహర్‌రెడ్డి



ఖానాపురంలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నర్సంపేట : లక్నెపల్లిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

**PUBLIC NOTICE**

The General Public are hereby put on the general notice that, my client **Smt. Kundanapalli Geetha W/o. Ravinder Reddy,** R/o. H.No. 23-6-170/V-87, Temple Tree Villas, Hunter Road, Hanamkonda. I issue the following General notice to the General Public that, my client has entered into an agreement of sale with its previous owner Sri Addagatla Rajendra Prasad S/o. Rajeshwar Rao for purchase of the open plot measuring 400 Sq. Yards or 334.61 Sq. Mts. in Sy. No.205 with bifurcated Sy. No.205/E (As Per Revenue Records & Registered Self Declaration vide Doc. No.51/2025), situated at Shayampet (J) Revenue Village, Kazipet Mandal, Hanamkonda District, within the limits of GWMC Warangal which is shown in the below schedule of the property. Therefore if anyone has got any objection over the schedule property having the legal right or claim over the said property, they can claim to the undersigned with documentary proof of evidence within a period of 7 (Seven) days from the date of publication, failing which my client will proceed with the registration of the schedule property from the Vendor and subsequent objections will not be entertained.

**Schedule of the Property:** Sy.No.205 with bifurcated Sy. No.205/E (As Per Revenue Records & Registered Self Declaration vide Doc. No.51/2025) situated at Shayampet (J) Village, Kazipet Mandal, Hanamkonda District within the limits of GWMC Warangal with the following boundaries: East : Open Plot of G.Narsaiah & Others, West : 80 Feet wide road, North : Plot of Narsaiah, South : Open plot of V.Rajashekaram.

Date: 16-04-2025

Sd/- **CH. MALLA REDDY** B.A.,LL.B
ADVOCATE & 1-7-1298. Road No. 8,
Advocates Colony, Hanamkonda.

## రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో తరలాలి



వాల్ పెయింటింగ్ రాస్తున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్ చౌరస్తా, ఏప్రిల్ 16: హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పిలుపునిచ్చారు. బుధవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని 27, 28వ డివిజన్లలో రజతోత్సవ సభ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. భవిష్యత్ బీఆర్ఎస్ పార్టీదేనని చెప్పారు. మాయ మాటలతో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని సాధించినా ప్రజా సంక్షేమ పథకాల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. ఎమ్మెల్యేలను ప్రజలు ప్రశ్నిస్తున్న తీరు చూస్తే ఈ విషయం స్పష్టమవుతోందని చెప్పారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి పదవుల కోసం కాంగ్రెస్ నాయకులు తన్నుకుంటున్నారని పేర్కొన్నారు. అనంతరం సభను విజయవంతం చేయాలని వాల్ పెయింటింగ్ రాశారు. 27, 28వ డివిజన్ల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

వరంగల్, ఏప్రిల్ 16 : బల్దియా ఆవరణలో సాధారణ నిధులతో చేపట్టిన స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె స్విమ్మింగ్ పూల్ పనుల పురోగతిని పరిశీలించారు. రూ.1.50కోట్లతో చేపట్టిన పూల్ నిర్మాణ పనులు నత్తనడకన సాగడంపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు తొందరగా పూర్తయ్యేలా ఇంజినీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. స్విమ్మింగ్ పూల్ చుట్టూ గ్రీనరీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీఎంహెచ్‌వో రాజారెడ్డి, హెచ్‌వో రమేశ్, ఎంహెచ్‌వో రాజేశ్, ఈఈ రవికుమార్, డీఈ రాజ్‌కుమార్, ఏఈ శ్రీకాంత్ పాల్గొన్నారు.

### స్మార్ట్‌సిటీ రెండు రోజుల శిక్షణకు గ్రేటర్ కమిషనర్

వరంగల్, ఏప్రిల్ 16 : స్మార్ట్‌సిటీస్ (ఎస్‌యూడీఎస్-2) ప్రాజెక్టులో భాగంగా చెన్నైలో నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే హాజరయ్యారు. నగరాల్లో స్పాంజ్ పార్కుల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు డిజైన్లు రూపొందించడం, ప్రధాన పట్టణాల్లో సంభవించే వరదలను తగ్గించడం, భూగర్భ జలాలు పెంపొందించడంపై వివరించారు.

### రైలు నుంచి జారి పడి యువకుడి మృతి

వరంగల్, ఏప్రిల్ 16 : వరంగల్ ఏసీరెడ్డి నగర్‌కు చెందిన పెరుమాళ్ల అనిల్ (29) ప్రమాదవశాత్తు రైల్లో నుంచి జారిపడి మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. కూలి పని కోసం రామగుండం వెళ్లేందుకు కోర్బా ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తూ పాత రైల్వే గేట్ ప్రాంతంలో జారి పడడంతో తలకు గాయాలయ్యాయి. కుటుంబసభ్యులు చికిత్స కోసం ఎంజీఎం ఆస్పత్రికి అక్కడి నుంచి హైదరాబాద్‌లోని వెల్‌నెస్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు. పంచనామా నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

### ఎమ్మెల్సీ దాసోజును కలిసిన డాక్టర్ హరిరమాదేవి



ఎమ్మెల్సీ శ్రవణ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న హరిరమాదేవి

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 16: శాసనమండలి సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్‌ను వరంగల్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు డాక్టర్ హరిరమాదేవి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆమె శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

### మృతుడి కుటుంబానికి స్నేహితుల ఆర్థికసాయం

నర్సంపేట, ఏప్రిల్ 16: మండలంలోని గురిజాలకు చెందిన నిరుపేద దాసరి కొమ్మాలు ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. ఉండేందుకు ఇల్లు కూడా లేదు. కుమారుడు, కూతురు ఉన్నారు. బుధవారం ఇదే గ్రామానికి చెందిన స్నేహితుల విరాళాలుగా వేసుకున్న రూ.49వేలను బాధిత కుటుంబానికి అందజేశారు. దాతలు బండారి వెంకటేశ్వర్లు, మర్ద రవీందర్, గొలను కొండ వేణు, వీరబోయిన కృష్ణ, డక్క శ్రీనివాస్, మర్ద లక్ష్మణస్వామి, మర్ద అనిల్, గుర్రం అచ్చయ్య, గొడిశాల శ్రీనివాస్, బండారి చందర్, బండారి చిన్న వెంకటేశ్వర్లు, చిన్నపెల్లి సాంబశివుడు, మంచిక రాజు, మల్లయ్య ఉన్నారు.

### కుక్కల దాడిలో పలువురికి తీవ్రగాయాలు

నర్సంపేట, ఏప్రిల్ 16: పట్టణంలోని 10వ వార్డులో వీధి కుక్కల దాడిలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. రిటైర్డ్ పీఈటీ నాడెం సాంబయ్య మంగళవారం రాత్రి ప్రధాన రహదారిపై నడుచుకుంటూ వెళ్తుండగా వీధి కుక్కలు దాడి చేశాయి. కాలుకు గాయం కాగా స్థానికులు ఆస్పత్రికి తరలించి చికిత్సలు అందించారు. మరో ముగ్గురిని కూడా కుక్కలు కరవడంతో గాయాలపాలయ్యారు.

### గాయపడిన మహిళకు పరామర్శ

కరీమాబాద్, ఏప్రిల్ 16: ఉర్సులో కోతుల దాడిలో గాయపడిన గుడిమెల్ల కవితను బుధవారం 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి పరామర్శించారు. కోతులు, కుక్కల దాడిలో గాయపడిన వారికి రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఖర్చుల కోసం రూ.10వేల చొప్పున ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.

NTW-326545

**PLOT FOR SALE**

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.

NT-329891

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565



నర్సంపేట : తహసీల్ కార్యాలయ ద్వారంపై విరిగి పడిన పెద్ద చెట్టు



నర్సంపేట : మహేశ్వరం శివారులో విరిగిపడిన సూచిక బోర్డులు



చెన్నారావుపేట: వర్షపు నీటిలో నుంచి తడిసిన మక్కలను తీస్తున్న రైతు



వర్ధన్నపేట: రాలిన మామిడికాయలతో రైతు



నర్సంపేట: మార్కెట్‌లో మక్కలు కొట్టుకుపోగా రోదిస్తున్న మహిళా రైతు బానోత్ మంగమ్మ

# అకాల వర్షం.. రైతన్న ఆగమాగం

- జిల్లాలో గాలివాన బీభత్సం
- మంగళవారం రాత్రి దంచి కొట్టిన వర్షం
- నేలవాలిన వరి, మక్కజొన్నతో రైతులకు తీవ్ర నష్టం
- రాలిపోయిన మామిడి కాయలు
- నర్సంపేట మార్కెట్‌లో వాన నీటి వరదలో కొట్టుకుపోయిన మక్కలు
- పలు ఇళ్లపై ఎగిరిపోయిన రేకులు
- రోడ్లపై కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలు

### మార్కెట్‌లో మక్క రైతుల కన్నీరు

నర్సంపేట: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో మక్కలు ఆరబోసిన రైతులు కంట కన్నీరు పెట్టుకున్నారు. చెడగొట్టువాన కురిసి మార్కెట్‌లో ఆరబోసుకున్న మక్కలు భారీ వరదల్లో నీటిలో కట్టుకుపోయాయి. కొట్టుకపోతున్న మక్కలను కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ప్రయత్నాలు చేసినా ప్రయోజనం లేకపోవడంతో వారు లబోదిబోమంటూ రోదించారు. ముత్యాలమ్మతండాకు చెందిన బానోత్ మంగమ్మ-మోహన్ దంపతులు తెచ్చిన రెండు ట్రాక్టర్ల నిండా మక్కలు మార్కెట్‌లో వరదకు కొట్టుకుపోవడంతో బోరున విలపించారు. ఓటాయితండాకు చెందిన భూక్య రంగమ్మ మక్కలు కూడా మార్కెట్‌లో కొట్టుకుపోయాయి.



వర్షానికి నర్సంపేట మార్కెట్‌లో కొట్టుకుపోయిన మక్కలు



కొట్టుకుపోయిన మక్కలను దగ్గరకు చేస్తున్న రైతు

నమస్తే నెట్‌వర్క్, ఏప్రిల్ 16: జిల్లాలో మంగళవారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. చేతికొచ్చే దశలో వరి, మిర్చి, మక్కజొన్న దెబ్బతినడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. మామిడి కాయలు నేలరాలి ఆర్థికంగా నష్టపోయారు. గాలికి ఇళ్లపై రేకులు ఎగిరిపోయాయి. కొన్నిచోట్ల విద్యుత్ తీగలపై పడ్డాయి. నర్సంపేట మండలం మహేశ్వరం, లక్నెపల్లి శివారు నర్సంపేట-వరంగల్ ప్రధాన రహదారి, నర్సంపేట-మల్లంపల్లి ప్రధాన రహదారుల్లో గాలులకు పలుచోట్ల పెద్ద చెట్లు విరిగిపడ్డాయి. గురిజాలలో బలమైన గాలులకు చెక్క నాగరాజు, సుగుణ ఇళ్లపై పెద్ద చెట్లు పడి భారీగా ఆస్తి నష్టం జరిగింది. పట్టణంలో పెట్రోల్ బంక్‌పై హోర్డింగ్ కూలింది. తహసీల్దార్ కార్యాలయ ద్వారంపై చెట్టు విరిగి పడింది. మహేశ్వరం శివారులో ఈదురుగాలులకు సూచిక బోర్డులు విరిగిపడ్డాయి. దుగ్గొండి మండలంలోని పలు గ్రామాల్లో రహదారులపై చెట్లు నేలకొరిగాయి. వ్యవసాయ బావుల వద్ద కరెంట్ స్తంభాలు కూలాయి. అడవి రంగాపురంలో సింగతి సునీల్ రెండు ఎకరాల్లో వేసిన బొప్పాయితోట సగానికిపైగా గాలివానకు వాలిపోయాయి. లక్ష్మిపురానికి చెందిన మనుపాటి సారయ్యకు చెందిన ఎకరం అరటి తోట పూర్తిగా విరిగిపోయింది. మండల వ్యాప్తంగా మొత్తం 13 ఎకరాల్లో అరటి పంట దెబ్బతిన్నట్లు ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి, జీపీ తండాలో నునావత్ శంకర్, శ్రీనివాస్, రాకేశ్, రాజుకుమార్‌కు చెందిన ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, మందపల్లి, తిమ్మంపేటలో రెండు కరెంట్ స్తంభాలు విరిగిపడినట్లు ఏఈ ప్రత్యూష తెలిపారు. రేఖంపల్లిలో నేలవాలిన మక్కజొన్న పంటను ఏవో మాధవి పరిశీలించారు. నాచినపల్లిలో రామాలయంలో 40 అడుగుల ధ్వజస్తంభం నేలకొరిగింది. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన కౌలు రైతు సంకటి చంద్రమౌళి మక్కజొన్నలను బతుకమ్మ సెంటర్ వద్ద ఆరబోసుకోగా వర్షం కురిసి నీటిలో కొట్టుకుపోయాయి. వందలాది ఎకరాల్లో వరి నేలవాలింది. మామిడితోటలో కాయలు రాలి రైతులు తీవ్రంగా నష్టపోయారు. చాలాచోట్ల ఇళ్లపై రేకులు ఎగిరిపోయాయి. చెన్నారావుపేట - జల్లి గ్రామం వరకు చెట్లు విరిగి రోడ్లపై పడ్డాయి. విద్యుత్ స్తంభాలు విరిగాయి. వర్ధన్నపేట మండలంలోని మామిడితోటల్లో కాయలు భారీగా రాలిపోయాయి. వారం రోజుల్లో కోసేందుకు సిద్ధంగా ఉన్న సమయంలో మంగళవారం రాత్రి గాలివానతో పెద్ద సంఖ్యలో రాలాయి. దీంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. దమ్మన్నపేట శివారులో రైతు వెంకటేశ్వర్‌రావుకు చెందిన మామిడి తోటలో కాయలు రాలిపోయాయి. ఖానాపురం మండలంలో అకాల వర్షానికి పాకాల ఆయకట్టులో వందలాది ఎకరాల్లో వరి పంట నేలవాలింది. తుంగబంధం, సంగెం కాల్వ పారకంలో కోత దశకు చేరిన వరి పంట నేలవాలింది. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. అసలే కూలీల కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతాంగానికి అకాల వర్షాలతో అతలాకుతలమవుతున్నారు. నల్లబెల్లి మండలంలో అకాల వర్షానికి మక్కజొన్న పంట నేలవాలింది. పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కల్లాల్లో ఆరబోసిన మక్కజొన్న, ధాన్యం తడిసి ముద్దయ్యాయి. భారీ వృక్షాలు రోడ్లకు అడ్డంగా కూలి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నెక్కొండ మండలంలో గాలిదుమారానికి ఇండ్లపై రేకులు కొట్టుకుపోయి, పాక్షికంగా ధ్వంసమైనట్లు తహసీల్దార్ రాజ్‌కుమార్ తెలిపారు. నాంపల్లి చంద్రయ్య, నాంపల్లి విజయ, చిన్నకొర్పోలులో బానోత్ బుజ్జి, నక్కలగుట్ట తండాలో బాదావత్ బిల్యా, చెరువుముందటి తండాలో కునుసోత్ రంగమ్మ, తొగరు బుచ్చమ్మ, వెంకటాపురంలో బోనగిరి రాందాస్‌కు చెందిన ఇళ్లపై రేకులు కొట్టుకుపోయినట్లు డీటీ రవి తెలిపారు. చిన్నకొర్పోలులో చెట్లు విరిగాయి. మక్కలు, వడ్లు తడిసి రైతులు నష్టపోయారు.



నర్సంపేట : ఇంటిపై కూలిన చెట్టు



దుగ్గొండి : దెబ్బతిన్న ఇల్లు చూపుతూ..



చెన్నారావుపేట: ఇల్లు కూలిన కుటుంబం



నల్లబెల్లి: నేలకొరిగిన విద్యుత్ పోల్



నెక్కొండ: గాలికి ఎగిరి కింద పడ్డ ఇంటి పైకప్పు రేకులు



ఖానాపురం : పాకాల ఆయకట్టులో నేలవాలిన వరి పంట



దుగ్గొండి : మక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఏవో మాధవి

## ఐదుగురికి సామాజిక సేవ శిక్ష

వరంగల్ చౌరస్తా, ఏప్రిల్ 16: వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన వారికి కోర్టు సామాజిక సేవతోపాటు జరిమానా విధించింది. వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 27మందిని కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం గొర్రెకుంటకు చెందిన మోహన్ బేగ్ కు రూ.వెయ్యి జరిమానాతోపాటు రెండు రోజులు సామాజిక సేవ, సుబేదారికి చెందిన మహ్మద్ పాషా, లేబర్ కాలనీకి చెందిన పోలెపాక పవన్, కరీమాబాద్‌కు చెందిన మహ్మద్ అలీబేగ్, పాపయ్యపేటకు చెందిన మహ్మద్ తాజుద్దీన్‌లకు మూడు రోజుల సామాజిక సేవశిక్ష విధించడం జరిగినట్లు తెలిపారు. ఒకే రోజు ఐదుగురికి సామాజిక సేవ శిక్ష విధించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. వారితో వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ ఎదురుగా ఉన్న వెటర్నరీ హాస్పిటల్ ఆవరణలో పారిశుధ్య చర్యలు నిర్వహింపజేసినట్లు తెలిపారు. వీరితోపాటు మరో 22 మందికి రూ.31వేల 400 జరిమానా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతున్న మరో ముగ్గురికి రూ.3వేల 500 జరిమానా విధించినట్లు సీఐ వివరించారు.

## గవిచర్ల పొదుపు సంఘంలో నగదు చోరీ

సంగెం, ఏప్రిల్ 16 : పురుషుల పొదుపు సంఘంలోని సీసీ కెమెరాలను ధ్వంసం చేసి డబ్బులను దోచుకెళ్లిన ఘటన మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గవిచర్లలోని రామలింగేశ్వర పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు గుండెబోయిన ఎల్లగౌడ్ , అకౌంటెంట్ రంగరాజ్ రాజశేఖర్‌తో కలిసి ఈనెల 15సాయంత్రం సంఘం డబ్బులను మెయిన్ లాకర్‌లో పెట్టారు. మరో రూ.10వేలు రాగా మెయిన్ లాకర్‌లో కాకుండా టేబుల్ డెస్క్‌లో పెట్టి తాళాలు వేసి వెళ్లిపోయారు. బుధవారం వెళ్లి చూసేసరికి సంఘం ముందున్న సీసీ కెమెరా ధ్వంసం చేసి ఉంది. తాళాలు పగులగొట్టి లోపలికి వెళ్లిన తర్వాత ఉన్న రెండు సీసీ కెమెరాలను ధ్వంసం చేసి ఉంది. టేబుల్ డెస్క్‌లో రూ.10వేలు లేవు. గుర్తుతెలియని వ్యక్తులు అర్ధ రాత్రి చోరీ చేశారని సంఘం అధ్యక్షుడు గుండెబోయిన ఎల్లగౌడ్ బుధవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ఎల్. నరేష్ తెలిపారు.

### భూ బాధితులకు న్యాయం చేస్తాం

వరంగల్, ఏప్రిల్ 16 : గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోయిన బాధితులకు న్యాయం చేస్తామని కలెక్టర్ సత్యశారద అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంగెం మండలం తిమ్మాపూర్, గీసుగొండ మండలం మచ్చాపూర్‌లో భూములు కోల్పోయిన రైతులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నేషనల్ హైవే యాక్ట్ అనుసరించి రైతులకు న్యాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, సంగెం తహసీల్దార్ రాజ్‌కుమార్, గీసుగొండ తహసీల్దార్ రియాజ్ ఉద్దీన్ పాల్గొన్నారు.

### కట్ర్యాలలో ఒకరి ఆత్మహత్య

వర్ధన్నపేట, ఏప్రిల్ 16: మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన మునుకుంట్ల రాజు(35) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తుల కథనం ప్రకారం.. ఆర్థిక, అనారోగ్య సమస్యలు తాళలేక మనోవేదనతో మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. బుధవారం ఉదయం పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### జర్నలిస్టుల దీక్షలకు డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ల మద్దతు

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 16: అర్హులైన జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని కోరుతూ తూర్పు జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం మూడో రోజుకు చేరాయి. డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, మసూద్, కార్పొరేటర్లు మరుపల్లి రవి, సిద్దం రాజు సందర్శించి సంఘీభావం తెలిపారు.

### కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తా

కరీమాబాద్, ఏప్రిల్ 16: కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తానని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. 33వ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పసునూరి వీరయ్య ప్రమాదవశాత్తు మరణించగా కుటుంబ సభ్యులకు బుధవారం పెరుకవాడలోని క్యాంపు కార్యాలయంలో రూ.2లక్షల ప్రమాదబీమా చెక్కు అందజేశారు. ఆయన మాట్లాడుతూ కార్యకర్తలను కంటికిరెప్పలా చూసుకుంటానని చెప్పారు. సురేష్, రాజు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇళ్లకు స్పెషల్ ఆఫీసర్ల నియామకం

వరంగల్, ఏప్రిల్ 16 : జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పర్యవేక్షణకు స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. జిల్లా పరిధిలోని మూడు నియోజవర్గాలకు స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ బుధవారం కలెక్టర్ సత్యశారద ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ తూర్పు స్పెషల్ ఆఫీసర్‌గా బల్దియా కాశిబుగ్గ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, నర్సంపేటకు ఆర్డీవో ఉమారాణి, వర్ధన్నపేటకు జిల్లా కో ఆపరేటివ్ అధికారి ఎం.నీరజను నియమించారు.

### సీకేఎం ప్రిన్సిపాల్‌కు సన్మానం

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 16: వరంగల్ దేశాయిపేటలోని సీకేఎం ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ధర్మారెడ్డిని కళాశాల అధ్యాపకులు బుధవారం సన్మానించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేశారు. కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జీ శశిధర్‌రావు, అధ్యాపకులు డాక్టర్ కేఎల్‌వీ వరప్రసాదరావు, సూపరింటెండెంట్ జీ శ్రీనివాస్, ఎన్‌సీసీ ఆఫీసర్ పి.సతీష్‌కుమార్, లైబ్రేరియన్ ఎస్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

### స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలి

గీసుగొండ, ఏప్రిల్ 16: టెక్స్‌టైల్ పార్క్‌లో స్థానికులకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సన్నబియ్యం లబ్ధదారుడు దౌడు సంపత్ - రాజకుమారి దంపతుల ఇంట్లో బుధవారం కలెక్టర్ సత్యశారదతో కలిసి భోజనం చేశారు. అనంతరం టెక్స్‌టైల్ పార్కును సందర్శించారు. పార్కులో కిటెక్స్ కంపెనీలో పనులను పరిశీలించారు. జోన్ మేనేజర్ స్వామి, తహసీల్దార్ రీయాజుద్దీన్, ఎంపీడీవో కృష్ణవేణి, ఎంపీవో ప్రభాకర్ పాల్గొన్నారు.


### కేంద్ర టెక్స్‌టైల్ కమిషనర్ రూప్‌రాశీతో వీసీ

కాశీబుగ్గ, ఏప్రిల్ 16: తెలంగాణ కాటన్ అసోసియేషన్ అండ్ ఇండస్ట్రీస్ రాష్ట్ర అధ్యక్షుడు, వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి బుధవారం కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్ ఆధ్వర్యంలో జూమ్ మీటింగ్‌లో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల టెక్స్‌టైల్ సెక్రటరీలు, ఫైనాన్స్ సెక్రటరీలు, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీఎండీ లలిత్‌కుమార్ గుప్తా, కాటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, టెక్స్‌టైల్ స్పిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. వారు దేశంలో పత్తి ఉత్పత్తి వినియోగము, దిగుమతి సుంకాలపై చర్చించారు.

### కొనుగోలు కేంద్రం ప్రారంభం

వర్ధన్నపేట, ఏప్రిల్ 16: వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఫిరంగిగడ్డ, ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావుతో కలిసి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బుధవారం ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వినియోగించుకోవాలని సూచించారు. ఏఎంసీ చైర్మన్ వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ రాజేశ్‌ఖన్నా పాల్గొన్నారు.

### వడదెబ్బతో మహిళ మృతి



వసంత (ఫైల్)

నర్సంపేట, ఏప్రిల్ 16: వడదెబ్బతో మహిళ మృతిచెందిన ఘటన మండలంలోని గార్లగడ్డతండాలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన పాల్తియ వసంత (40) -భద్రు దంపతులకు ఇద్దరు సంతానం. వీరికి మూడెకరాల వ్యవసాయ భూమి ఉంది. ఎకరం భూమిలో మక్కజొన్న, మరో రెండు ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు. రెండు రోజులుగా వసంత తన ఇద్దరు కుమార్తెలతో మక్కజొన్న కంకులను ఏరుతున్నది. ఎండ దెబ్బ తగిలి తీవ్ర అస్వస్థతకు గురై వాంతులు, విరేచనాలు చేసుకుంది. మంగళవారం సాయంత్రం కుటుంబ సభ్యులు ఆమెను నర్సంపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందింది.

### బస్టాండ్‌లో వాటర్ రిఫ్రిజిరేటర్ ప్రారంభం

నర్సంపేట, ఏప్రిల్ 16: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల కోసం డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి తన తల్లి గోగుల జయశ్రీ జ్ఞాపకార్థం వాటర్ రిఫ్రిజిరేటర్ ఏర్పాటు చేయగా బుధవారం ఆర్టీసీ డీఎం ప్రసూనలక్ష్మి ప్రారంభించారు. బీఆర్ఎస్ నేత రాయిడి రవీందర్‌రెడ్డి, డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, ఎంఎఫ్ ప్రభాకర్, సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, గోగుల రాణీరుద్రమ, ప్రతాప్‌రెడ్డి ఉన్నారు.

### ఎండల్లో అప్రమత్తంగా ఉండాలి

దుగ్గొండి, ఏప్రిల్ 16: ఎండల్లో వడదెబ్బకు గురవకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ డిప్యూటీ డీఎంహెచ్‌వో ఐ ప్రకాశ్ తెలిపారు. బుధవారం మండలంలోని వెంకటపురం, దుగ్గొండి సబ్ సెంటర్లను ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఇతర మందులు అందుబాటులో ఉంచాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. డాక్టర్ కిరణ్‌రాజ్, సీహెచ్‌సీ సాంబయ్య పాల్గొన్నారు.